# సేవ్ ద హెల్త్ యూనివర్సిటీ స్టూడెంట్ గ్రూప్ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహరావు కుమారుడు పి.వి. ప్రభాకర్ రావు

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**

1).దేవుని సంఘము ప్రపంచ పరిచర్య సంస్థ , విశ్వవిద్యాలయ స్వచ్ఛంద సమూహం 'ఏ ఎస్ ఈ జెడ్ భూమి కోలుకునే దినము మరియు ప్రపంచ వ్యాప్త కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఏ ఎస్ ఈ జెడ్ , ఏ నుండి జెడ్ సేవ్ ద హెల్త్ యూనివర్సిటీ స్టూడెంట్ గ్రూప్ ఉదయమున 10:00 %గా.వీ%. నుండి 1: 30 .వరకు హైదరాబాదులోని సంజీవయ్య పార్క్ వద్ద దాదాపు 200 ఏ ఎస్ ఈ జెడ్ సభ్యులు , చెరువు చుట్టూ శుభ్రపరిచి 50 – పెద్ద సంచుల నిండా చెత్తను ప్రోగు చేశారు.







2).చెరువును శుభ్రపరిచే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రధానమంత్రి పి.వి నరసింహరావు కుమారుడు పి. వి. ప్రభాకర్ రావు , తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకిష్ట , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ జితేంద్ర రావు , రాంగోపాల్ కార్పొరేటర్ సుచిత్ర , జిహెచ్ఎంసి అధికారులు శోభ , ఎస్ ఎస్ . దాన గౌడ్ , వెంకటేష్ , ఎస్ ఎఫ్ ఏ సోలోమోన్ తదితరులు పాల్గొన్నారు అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

3). ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ప్రధానమంత్రి నరసింహరావు కుమారుడు . ప్రభాకర్ రావు మాట్లాడుతూ కార్బన్ మోనాక్సైడ్ , సల్ఫర్ డయాక్సైడ్ , హైడ్రో ఫ్లోరో కార్బన్ మొదలగు వాటి వాడకం పెరగడం వల్ల భూమి వేడి ఎక్కుతుందని పేర్కొన్నారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల వాతావరణ మారిపోతుందని భూమి వేడెక్కడం వల్ల జీవకోటికి భవిష్యత్తులో మరింత కష్టంగా ఉండవచ్చని పేర్కొన్నారు.



4). ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్రం కౌన్సిల్ ఉన్నత విద్య మండలి చైర్మన్ , ప్రొఫెసర్ బాలకిష్ట మాట్లాడుతూ శుభ్రపరిచే కార్యక్రమం అద్భుతమైన ప్రోగ్రాం అని , పర్యావరణనీ పరిరక్షించడము ఒక ఛాలెంజ్ వలే మారిందన్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల ఓజోన్ ద్వారా దెబ్బతింటుందని మరియు పర్యావరణాన్ని కాపాడే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టిన అసేజ్ విద్యార్థులను కొనియాడారు. అంతేకాకుండా 19 , 20 వ శతాబ్దంలో యూ కే , అమెరికా ప్రపంచమును స్థాపించిందని 21 శతాబ్దంలో భారతదేశం స్థాపించబోతుందని పేర్కొన్నారు.

5). ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత చెరువులను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొనడం మంచి అవకాశం అన్నారు మరియు తెలంగాణ ప్రభుత్వం నుండి మరియు తెలంగాణ ముఖ్యమంత్రి ద్వారా మరియు మినిస్టర్ ల ద్వారా కూడా సిటీ మినిస్టర్ ల ద్వారా కూడా సహకార అందిస్తామని తెలిపారు.

6). ఏ ఎస్ ఈ జెడ్ యొక్క పునాదియైన దేవుని సంఘము ప్రపంచవ్యాప్తముగ 175 దేశములలో ఉన్న అంతర్జాతీయ సంఘము, మరియు ఈ సంవత్సరము దాని 60 వ వార్షికోత్సవమును నమోదు చేసెను. పరిశుద్ధ గ్రంథము అనుగుణముగా 'తండ్రి దేవుడు' మరియు 'తల్లి దేవుడు'ను విశ్వసించే 3.7 మిలియన్ల విశ్వాసులు ఉన్నారు. ఇది 2,000 సంవత్సరముల క్రితము యేసు క్రీస్తు యొక్క మాదిరిని వెంబడించి, తొలినాటి సంఘము యొక్క అసలైన విధముగా 'క్రొత్త నిబంధన పస్కా'ను ఆచరించు ఏకైక సంఘము. . 'నిన్ను వలె మీ పొరుగు వారిని ప్రేమించండి' అనే బోధ ప్రకారముగా, రక్త దానము, పర్యావరణ శుభ్రత, ఇరుగుపొరుగు వారికి సహాయ పడుట, మరియు అత్యవసర సహాయక చర్యలు వంటి సామాజిక సహకార కార్యక్రమము చేపడుతున్నారు.

# జాతీయ సమైక్యత శిబిరానికి తారా విద్యార్థులు





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ లో జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాలకు చెందిన జి. సౌమ్య ,ఎమ్మెస్సీ ప్రీవియస్ మరియు సి.హెచ్. రాజేష్ బిఏ ద్వితీయ సంవత్సరాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలిపినారు. ఈ ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరము ఆంధ్రప్రదేశ్ లోని వెస్ట్ గోదావరి జిల్లా నర్సాపూర్లో ఫిబ్రవరి మూడవ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి 6 మంది విద్యార్థుల బృందము బయలుదేరుతుందని అందులో తమ కళాశాలకు చెందిన ఇద్దరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవకాశము కలగడం చాలా సంతోషమని తెలిపినారు. ఈ జాతీయ సమైక్యత శిబిరానికి తమ కళాశాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేయడం పట్ల ఉస్మానియా విశ్వవిద్యాల యు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేయడం జరిగింది. తమ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ పేర్కొన్న ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడం, స్వచ్ఛత హి సేవ ట్రాఫిక్ నిబంధనలు మత్తు పదార్థాల వినియోగాలకు సంబంధించి విద్యార్థులలో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఈ అవకాశం దక్కిందని ఈ తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాల అధ్యాపకుడికి ప్రశంసలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డికి చెందిన జీవశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సదయ కుమార్ ను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ప్రశంస పత్రంతో సన్మానించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.తమ కళాశాలకు చెందిన జీవశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సదయకుమార్ ఎన్ఎస్ఎస్ అధికారిగా, యువ టూరిజం కన్వీనర్ గా అనేక సామాజిక కార్యక్రమాలలో జిల్లాస్థాయి అధికారులతో పాల్గొనడమే కాకుండా విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించినందుకుగాను జిల్లా స్థాయిలో ప్రశంసలు లభించడం కళాశాలకే గర్వకారణమని తెలిపినారు. కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని పంచుకుంటూ, విద్యార్థుల మన్నున్నలు పొందడం కంటే అధ్యాపకులకు మరేది గొప్ప కాదని, దానికి ప్రతిఫలంగా తమ అధ్యాపకుడికి జిల్లాస్థాయి ప్రశంసలు లభించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని, విద్యార్థులు తమ కళాశాల అధ్యాపకుని ప్రశంసించడం జరిగిందని తెలిపినారు.

# 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన కాళ్లకల్ విద్యుత్ ఏఈ కృష్ణ



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**

మెదక్ జిల్లా కాళ్ళకల్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో విద్యుత్ ఏ.ఈ గా పనిచేస్తున్న చిర్ర కృష్ణ ను ఏసీబీ అధికారులు 20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకొని అరెస్ట్ చేశారు కాళ్ళకల్ లో లక్కీ ఇండస్ట్రీ అనే నూతన పరిశ్రమ కోసం ట్రాన్స్ పార్మర్ నుండి విద్యుత్ సరఫరా కోసం 20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా మెదక్ రేంజ్ ఏసిబి డిఎస్పి సుదర్శన్ తెలిపారు

మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్లకల్ విద్యుత్ ఏఈ కృష్ణ కాళ్లకల్ పారిశ్రామిక వాడ లోని కొండాపూర్ లో లక్కీ నూతన పరిశ్రమ ఏర్పాటుకు సంజయ్ ఘోష్ 125 ట్రాన్స్ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా కోసం వెళ్లగా ప్రభుత్వనికి కట్టాల్సిన డిడి లు కడుతూ లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 వేలు రూపాయలు ముందు ఇవ్వగా ఇంకా డబ్బులు కావాలంటూ డిమాండ్ చేసారు. లంచం ఇవ్వడం ఇష్టం లేక అవినీతిశాఖ ను ఆశ్రయించారు. సోమవారం సంజయ్ ఘోష్ సోమవారం రోజు కాళ్లకల్ ఏఈ కృష్ణకు విద్యుత్ కార్యాలయంలోకి వచ్చి 20 వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కాళ్ళకల్ సబ్ స్టేషన్ లో ఏఈ గా పని చేస్తూ అవినీతి కి పాల్పడి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. మెదక్ రేంజ్ ఏసీబీ డిఎస్పీ సుదర్శన్ కాళ్లకల్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు కృష్ణను నాంపల్లి కోర్టుకు తరలించనునట్లు తెలిపారు.

# పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**

జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులే చదువుతారని మెరుగైన బోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాల్గొన్నారు.

# డీపీఎల్ ప్రీమియర్ లీగ్



**అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన డీపీఎల్ దుర్గనగర్ ప్రీమియర్ లీగ్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరి అంజిరెడ్డి, ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డితో కలిసి హాజరయ్యారు అనంతరం విజేతలకు గెలిచిన జట్టుకు బహుమతులను అందజేశారు.

# సృజన లక్ష్మీనగర్ కాలనీలో కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్



**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**అమీన్పూర్ మున్సిపల్ 13 వార్డు పరిధిలోని సృజనలక్ష్మీ నగర్ కాలనీలో పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, 15 వార్డు కౌన్సిలర్ కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ దంపతులు 26-1-2025 తేదీన రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, భరత జాతి ఔన్నత్యాన్ని కొనియాడారు. తదనంతరం కౌన్సిలర్ జి. లావణ్య శశిధర్ రెడ్డి తమ సొంత నిధులు 15 లక్షల రూపాయలతో సృజన లక్ష్మీ నగర్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఉదయం 11-30 గంటలకు కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులు ప్రారంభించారు. కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించటానికి విచ్చేసిన శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులకు సృజన లక్ష్మీ నగర్ కాలనీవాసులు పూర్ణ కలశంతో, సన్నాయి మేళంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అనిరుధ్ రెడ్డి, మున్నా, బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్ మరియు దేవస్థానం పాలక మండలి సభ్యులు, అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కె.ఎస్.జి. యువసేన కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సృజనలక్ష్మీ నగర్ కాలని వాసులు కమ్యూనిటీ భవనం నిర్మించిన కౌన్సిలర్ జి. లావణ్య శశిధర్ రెడ్డి కి మరియు అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కమ్యూనిటీ భవనానికి స్థలం ఇచ్చిన రామిరెడ్డి, శ్రీనివాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం కన్నుల పండుగలా సాగింది. వచ్చిన ముఖ్య అతిథులకు, నాయకులకు ధన్యవాదాలు తెలపడంతో కార్యక్రమం ముగిసింది.

# తారా విద్యార్థుల క్షేత్ర పర్యటన



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డికి చెందిన బిజినెస్ మేనేజ్మెంట్ మరియు కామర్స్ విభాగాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మేడ్చల్ లోని మహాలక్ష్మి ప్రొఫైల్స్ కంపెనీని సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారుతారా కళాశాలకు చెందిన బీబీఏ మరియు బీకాం విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మహాలక్ష్మి ప్రొఫైల్స్ కంపెనీని సందర్శించడం జరిగిందని, విద్యతోపాటు ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించడము ఈ క్షేత్ర పర్యటన ప్రధాన ఉద్దేశం అని తెలిపినారు. ఈ కంపెనీ యొక్క హెచ్ఆర్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ తారా కళాశాల విద్యార్థులకి తమ కంపెనీలో తయారయ్యే వస్తు ఉత్పత్తికి సంబంధించిన విషయాలతోపాటు ఉత్పత్తి తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా చూపించడం జరిగిందని దీనివల్ల విద్యార్థులు పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించి ప్రత్యక్ష అనుభవాన్ని పొందడం జరిగిందని తెలిపినారు. ఇటువంటి క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో జ్ఞాన సంపాదనతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి తోడ్పడతాయని తారా కళాశాల విద్యార్థులు తమ కంపెనీని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని తెలిపినారు ఈ కార్యక్రమము తారా కళాశాలకు చెందిన డాక్టర్ కరుణ పర్యవేక్షణలో జరిగిందని దీనితోపాటు కళాశాలకు చెందిన అధ్యాపకులు శ్యాంసుందర్ నందిని దీపిక మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో C2 తెలంగాణ ఛానల్, వాస్తవ తెలంగాణ న్యూస్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించిన దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ ...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** C2 తెలంగాణ ఛానల్ మరియు వాస్తవ తెలంగాణ దినపత్రికలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ, నిత్య నూతన కథనాలతో, ప్రజా సమస్య లే పరిష్కార లక్ష్యంగా C2 తెలంగాణ ఛానల్, వాస్తవ తెలంగాణ న్యూస్ దినపత్రిక పనిచేయటం అభినందనీయమన్నారు. రానున్న రోజులలో C2 తెలంగాణ ఛానల్, మరియు వాస్తవ తెలంగాణ న్యూస్ దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో C2 ఛానల్ C2 వాస్తవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కట్టా దుర్గా రావు, వైస్ ప్రెసిడెంట్ పర్వేజ్, విజన్ ఆంధ్ర పత్రిక రిపోర్టర్ నాగబాబు, మరియు యూనియన్ సభ్యులు సోహెల్, అద్మత్ అలీ, సలీం, అక్బర్ ఖాన్, శ్రీనివాస్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పద్మారావు గౌడ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి, తెలంగాణ మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ శాసన సభ్యులు పద్మారావు గౌడ్ ను . సికింద్రాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి . భగవంతుడి కృపతో.. అతి త్వరగా కోలుకొని ప్రజా సేవలో పాల్గొనాలని ఆయన అభిలాషించారు.

